సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

| సంపుటి : 02 | సంచిక : 129 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 13.09.2025 |
|---|---|---|---|---|



## సర్కారు బడిలో మంచి విద్య

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

4 లో



# మరింత పారదర్శకంగా.. ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇళ్లు పథకం కోసం కాల్ సెంటర్
- ఒక్క కాల్‌తో ఫిర్యాదు చేయొచ్చు
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని శుక్రవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. పేదవారి సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా నిర్మాణలకు సంబందించి దశలవారిగా లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తుంది. ఈ క్రమంలో ఇల్లు నిర్మాణం సమయంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారుల్లో అనేక అనుమానాలు వస్తున్నాయని, వీటికి సరైన సమాధానాలు చెప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఏర్పాటు చేశారని, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కాల్ సెంటర్‌ను ప్రారంభించారన్నారు. దీనికి 1800 599 5991 టోల్ ఫ్రీ నంబర్‌ను కేటాయించారని, ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పని చేసే ఈ కాల్ సెంటర్ కి లబ్ధిదారులు, సామాన్య ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సిబ్బంది తెలుసుకుని..



వాటిని నోట్ చేసుకుని సంబంధిత అధికారులకు పంపి.. పరిష్కారం అయ్యేలా చూస్తారన్నారు. అంతే కాకుండా లబ్ధిదారులే నేరుగా వెబ్ సైట్ లో వారి ఇంటి నిర్మణాలకు సంబందించిన ఫోటో లను అప్ లోడ్ చేసుకునే అవకాశాన్ని అలాగే వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ ను తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించదన్నారు. అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటి కల ను నెరవేర్చుకునే క్రమంలో ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా మొదటి నుండి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తి పారదర్శకంగా అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

## కోర్టు సముదాయాల కోసం తర్వలో స్థలాన్ని గుర్తిస్తాం

- మంత్రి పొన్నం ప్రభాకర్

3 లో





# ఏచూరి ఆశయాలు కొనసాగించాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సత్తిరెడ్డి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** సీపీఎం అఖిలభారత మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్య వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి లు పిలుపునిచ్చారు . ఏచూరి ప్రధమ వర్ధంతి సందర్భంగా ఈరోజు సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ రాజకీయ రంగంలో ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తున్నదని భారత రాజ్యాంగ మౌలిక విలువలైన ప్రజాస్వామ్యం లౌకికవాదం ఫెడరలిజం సామాజిక న్యాయం సమానత్వం సోషలిజంపై ఆర్ఎస్ఎస్ బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై తీవ్రమైన దాడి చేస్తున్న తరుణంలో దాన్ని ఎదిరించి పోరాడే శక్తులను ఐక్యపరిచి ముందుకు తీసుకు పోవడంలో సీతారాం ఏచూరి కృషి అసమానమైనదని ఇప్పుడు ఆయన మన మధ్య లేకపోయినా మరింత పటిష్టంగా ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని వారన్నారు .ప్రపంచంలో కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుందని భవిష్యత్ మొత్తం మనదేనని పేర్కొన్నారు. దేశంలో విపరీతంగా పెరిగిపోతున్న కుల, మత రాజకీయాలపై పోరాడాల్సిన అవసరముందన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు . కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యు లు బద్దిపడగ కృష్ణారెడ్డి, పుల్లంపల్లి సాయిలు, బక్కెల్లి బాలకిషన్, కర్రోళ్ల ఎల్లయ్య, ఆరుట్ల రవీందర్, ప్రశాంత్ బాబు, సార్ల యాదయ్య, తాడూరి భరత్ కుమార్, శ్రవణాచారి, కమలవ్వ సిద్ధవ్వ, వజ్రవ్వ, కిష్టవ్వ, లక్ష్మి, ఎండి గోరిమియా, లింగంపల్లి, మల్లయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.







# భారీ వర్షంతో మోడల్ స్కూల్ జల దిగ్బంధం

**సైదాపూర్, మన చౌరాస్తా :**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షంతో గ్రామం అంతటా వరద నీరు చేరి జలమయమైంది. ముఖ్యంగా కాలనీ ప్రాంతాల్లో నీరు రోడ్లపై ప్రవహించి ప్రజలకు ఇబ్బందులు కలిగించింది. మోడల్ స్కూల్ ప్రాంగణంలో వరద నీరు పెద్దఎత్తున చేరడంతో మొత్తం ప్రాంతం కుంటలా మారింది. నీటి మట్టం పెరిగిన కారణంగా స్కూల్‌లోకి వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. అయితే సమయానికి స్పందించిన అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులను సురక్షితంగా బయటకు పంపించారు. వరద నీటితో స్కూల్ ప్రాంగణం పూర్తిగా మునిగిపోవడంతో తరగతులు తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది. స్థానిక ప్రజలు తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను ఎదుర్కొంటున్నారు. అధికారులు పరిస్థితిని సమీక్షించి, సహాయక చర్యలు ప్రారంభించారు.



# వర్షానికి కూలిన ఇల్లు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మండలంలోని కట్కూరు గ్రామంలో వర్షానికి ఇల్లు కూలిన సంఘటన జరిగింది. రుద్రాక్ష యాదగిరి, బాలలక్ష్మి ఇల్లు కూలిపోయింది. సందర్భంలో ఇంట్లో వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు కూలిపోవడంతో పూర్తి నిరాశ్రయులైనమని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబం అవడం వల్ల తలదాచుకున్న ఇల్లు కూలిపోవడంతో తమన ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. కూలిన ఇల్లును పలు పార్టీ నాయకులు సందర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారి పరిశీలించి నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు.




# తృటిలో తప్పిన ప్రమాదం

**ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** హనుమకొండ హుస్నాబాద్ ప్రధాన రహదారి ఎల్కతుర్తి సర్కిల్ వద్ద శుక్రవారం నాడు తృటిలో ప్రమాదం తప్పింది. లోడుతో హుస్నాబాద్ వైపు వస్తున్న ఒక డిసిఎం వాహనము హైవే రోడ్డు కానుకొని ఉన్న మురుగు కాలువ వద్ద దిగబడి ఒకవైపు ఒరిగిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. హైవే నిర్మాణం చేస్తున్న అధికారులు సైడ్లకు మురుక్కాలవలను నిర్మించినప్పటికీ అది పూర్తిస్థాయిగా మట్టితో నింపకపోవడం వల్ల తరచుగా వాహనాలు దిగబడడం ప్రమాదాలు గురి కావడం జరుగుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 14న ఎన్డీఏ, సీడీఎస్ పరీక్షలు

హనుమకొండ, మన చౌరస్తా: ఈనెల 14వ తేదీన నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ), కంబైన్డ్ డిఫెన్స్ అకాడమీ సర్వీసెస్ (సీడీఎస్) పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ తెలిపారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సీడీఎస్ పరీక్ష, వడ్డేపల్లిలోని ప్రభుత్వ పింగిలి మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్డీఏ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఎన్డీఏ పరీక్ష ఉదయం 10 నుంచి 12:30 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4:30 వరకు రెండు సెషన్లలో, సీడీఎస్ పరీక్ష



ఉదయం 9 నుంచి 11 వరకు, మధ్యాహ్నం 12:30 నుంచి 2:30 వరకు, సాయంత్రం 4 నుంచి 6 వరకు మూడు సెషన్లలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఎన్డీఏ పరీక్షకు 410 మంది, సీడీఎస్ పరీక్షకు 207 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అలాగే వైద్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన సిబ్బంది, విద్యుత్తులో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడపాలని తెలిపారు. సమావేశానికి హనుమకొండ ఏసీపీ నరసింహారావు, టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పోస్టల్ శాఖ అధికారి శ్రీనివాస్, పింగిలి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి తదితరులు హాజరయ్యారు.

# వంగర హైస్కూల్‌లో సైకిల్ కానుక



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** వంగర గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులకు కేంద్ర హోం శాఖ సహాయమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని "మోడీ గిఫ్ట్" కార్యక్రమంలో భాగంగా సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలని, భవిష్యత్తులో సంజయ్‌న్న గర్వపడేలా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని, ఆయన తీసుకున్న నిర్ణయాలు సాధారణ ప్రజల జీవితాల్లో మార్పును తీసుకువస్తున్నాయని కొనియాడారు. బండి సంజయ్ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే, రాబోయే రోజుల్లో 9, 8, 7 తరగతి విద్యార్థులకు కూడా సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు, అలాగే 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు "మోడీ గిఫ్ట్" కింద స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి పృథ్వీరాజ్, మండల సీనియర్ నాయకులు గుండెల్లి సదానందం, దొంగల వేణు, శక్తి కేంద్ర ఇంచార్జ్ రఘునాయకుల ప్రదీప్ రెడ్డి, మండల యువమోర్చా అధ్యక్షుడు సింగం రాజేందర్, జుమ్మల శ్రీనాథ్, బైక్ అని అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు భవనాల కోసం స్థలాన్ని గుర్తిస్తాం..

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** హుస్నాబాద్‌లో బార్ అసోసియేషన్ వార్షికోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. కార్యక్రమానికి బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హుస్నాబాద్‌లో కోర్టు భవనాల కోసం 5 ఎకరాల స్థలాన్ని ఆర్డీవోతో కలిసి గుర్తిస్తామని, స్థలాన్ని గుర్తించిన తర్వాత భవనాల నిర్మాణ బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కోసం నాగారం రోడ్డులో 30 ఎకరాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. అలాగే లా డిపార్ట్మెంట్ నుంచి 4 కోర్టులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి సబ్ కోర్టును హుస్నాబాద్‌కు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామస్థులకు న్యాయ సహాయం అందించాలని న్యాయవాదులకు సూచించారు. పేదలకు న్యాయ



వ్యవస్థ అండగా ఉండాలని, ప్రజలకు న్యాయపరమైన సలహాలు, సూచనలు అందించేందుకు ముందుండాలని తెలిపారు. ప్రాంత అభివృద్ధిపై మాట్లాడుతూ, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తయితే లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని, కాలువల భూసేకరణ జరుగుతోందని చెప్పారు. భూమిని కోల్పోతున్న రైతులకు ఆర్థికంగా ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. అదనంగా, మహా సముద్రం గండి వద్ద టూరిజం ప్రాజెక్ట్, ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, భీమదేవరపల్లి నవోదయ స్కూల్, బాసర ట్రిపుల్ ఐటీ బ్రాంచ్, 50 సీట్ల పీజీ మెడికల్ కాలేజీ వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు.



# పవన్, బాలయ్య డూపుల సందడి

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో శుక్రవారం నాడు సినీ నటులు పవన్ కళ్యాణ్ బాలకృష్ణ డూపులు సందడి చేశారు. హుస్నాబాద్ లో ఈ నెల 17న ఒక వస్త్ర దుకాణం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించనున్న నేపథ్యంలో ముల్కనూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. గుంటూరు జిల్లాకు చెందిన అనిల్ కుమార్ బాలకృష్ణగా, రాజమండ్రి కి చెందిన లక్కీ పవన్ కళ్యాణ్ గా వేషం ధరించి ముల్కనూరులో సందడి చేయడం ఆకట్టుకుంది.

# మోడీ జన్మదినోత్సవంలో సేవా కార్యక్రమాలు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం ఈనెల 17న జరగనున్న సందర్భంగా 15 రోజులపాటు సేవా పక్షం పేరుతో పలు రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కొమరవెల్లి బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు బూర్గోజు స్వరూప తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆమె అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 15 రోజులపాటు ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి రూపకల్పన చేసుకోవడం జరిగిందని తెలిపారు.



# అలుపెరుగని యోధుడు 'ఏచూరి'

**చేర్యాల, మన చౌరాస్తా :** అలుపెరుగని పోరాట యోధుడు, అమరజీవి, మాజి పార్లమెంట్ సభ్యులు, సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ అన్నారు. ఏచూరి మొదట వర్ధంతి సభ శుక్రవారం చేర్యాల మండలం నాగపురి, శబాష్ గూడెం గ్రామ కమిటిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరుణ్ పాల్గొని మాట్లాడుతూ ఏచూరి భారతదేశ రాజకీయాల్లో విద్యార్థి దశ నుంచి చనిపోయేంత వరకు ఐదు దశాబ్దాల పాటు దేశానికి, పార్టీకి సేవలు అందించిన మహానేతనీ, సిద్ధాంతకర్త, విశ్లేషకులనీ,మూడుసార్లు జాతీయ కార్యదర్శి తో పాటు రాజ్యసభలో కూడా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిలదీయడంతో పాటు దేశ అభివృద్ధికి అవసరమైనటువంటి అనేక సలహాలు సూచనలు ఇచ్చి దేశ అభివృద్ధిలో తన పాత్ర పోషించిన మహానేత ఏచూరి అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ సీనియరు నాయకులు మోకు దేవేందర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, మోకు ఇంద్రం, నాయకులు ఇస్మాయిల్, ఆవుల చంద్రయ్య, జిడాల చంద్రయ్య,శబాష్ గూడెం గ్రామం కార్యదర్శి దండ్ల రమేష్, నాయకులు గందాల బాలు, దాసరి కనకయ్య, దండ్ల కొమురయ్య, మునీర్, రాజపేట జాన్, ముత్తగారి లక్ష్మయ్య, భూ లక్ష్మి నర్సింగ రావ్,ముత్తగారి శ్రీనివాస్, దేవులపల్లి కృష్ణమూర్తి,రమేష్, దేవనబోయిన కనకయ్య, ఉల్లంపల్లి రవి, ఎలుగు రవి, బండకింది యాదగిరి, నాగేష్, నాగపురి కిరణ్,బండకింది యాదగిరి పాల్గొన్నారు.





# కొమురవెల్లి బడిలో పందుల స్వైరవిహారం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పందుల స్వైర విహారం చేస్తున్నాయి. విద్యార్థులు ఉన్న సమయంలో పాఠశాల ఆవరణలో పందులు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయని కొమురవెల్లి గ్రామ ప్రజలు ఆరోపించారు. వెంటనే పందుల బెడద నుంచి విద్యార్థులకు విముక్తి కల్పించాలని కొమురవెల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ ని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.



# 16న బైరన్‌పల్లి అమరవీరుల సంస్కరణ సభ

చేర్యాల, మన చౌరాస్తా : తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ నెల 16న బైరాన్ పల్లి అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో బైరాన్ పల్లి అమరవీరుల సంస్కరణ సభ ను జయప్రదం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ ప్రచార కార్యక్రమములో కొంగరి వెంకట మావో పాల్గొని మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుండి తెలంగాణ ప్రజల విముక్తి కోసం నైజాం రజాకార్ల ,దొరల, జమీందారుల ఆగడాల ను ఎదిరించే క్రమంలో బైరాన్ పల్లి గ్రామస్తులు నాడు వీరోచితంగా పోరాడి ఆశువులు బాసి అమరులైన 96 మంది అమరవీరుల కు జోహార్లు అర్పించే కర్తవ్యం లో సిపిఎం పార్టీ కార్యకర్తలు ముందుండాలని నాడు ఆశువులు బాసిన అమరవీరుల పోరాట స్ఫూర్తితో నేడు పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని, బైరాన్ పల్లి లో జరిగే ఈ సంస్మరన సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు హాజరవుతున్నారని చేర్యాల గాంధీ సెంటర్ నుండి బైరాన్ పల్లి వరకు బైక్ ర్యాలీ చేర్యాల పట్టణం, చేర్యాల మండలం, కొమురవెల్లి మండలం సిపిఎం కార్యకర్తలు, సానుభూతి పరులు, ప్రజాసంఘాల సభ్యులు వేల సంఖ్యలో పాల్గొని బైకు ర్యాలీనీ, బైరాన్ పల్లి సంస్మరణ సభను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్, పార్టీ చుంచన కోట గ్రామ శాఖ కార్యదర్శి పండుగ యాదగిరి, బాలరాజు, యశ మైన నాగయ్య, వడ్లకొండ సత్తయ్య, గుడ్ల సదానందం, తరిగొప్పుల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.





# సర్కారు బడిలో కార్పొరేట్ స్థాయి విద్య

## వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామీణ, పట్టణ విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందుతోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్.పి.హెచ్.ఎస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా దాతల సహకారంతో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆడిటోరియం నిర్మాణం చేపట్టగా దాన్ని శుక్రవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్, ఎస్పీ సి.హెచ్ రూపేష్ ఐపీఎస్‌తో కలిసి కలిసి రిబ్బన్ కట్ చేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. తొలుత పాఠశాల కాలేజీ దాతల సహకారంతో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆడిటోరియం ప్రారంభానికి విచ్చేసిన సందర్భంగా శాలువాతో సత్కరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, దాతలను, కలెక్టర్, ఐపీఎస్, ఎమ్మెల్యేలకు శాలువాతో సత్కరించి షీల్డ్ ప్రదానం చేశారు. అదే విధంగా కళాశాల లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థినీలకు దాతల సహకారంతో 25వేల రూపాయలు, 10వేల రూపాయలు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... విద్యార్థులు జ్ఞానాన్ని విస్తరించుకునేలా, సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేలా, సృజనాత్మక ఆలోచనలకు వేదికగా ఈ సదుపాయాలు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు దాతలు ముందుకొచ్చి సహకరించడం శుభపరిణామమని అభినందించారు.

"ఎస్పీ రూపేష్ ఐపీఎస్ చిన్నతనం నుంచే పేదరికాన్ని జయించి, కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నారు. అటువంటి గొప్ప పదవిలో ఉన్నప్పటికీ తన చదివిన పాఠశాలకు తిరిగి వచ్చి సేవ చేయాలని అనుకోవడం ఆయనలోని గొప్ప గుణం. ఈ లక్షణాన్ని మీరందరూ అలవాటు చేసుకోవాలి. మీరు కూడా పెద్దవారిగా ఎదిగిన తర్వాత సమాజానికి తిరిగి సేవ చేయాలనే సంకల్పం కలిగి ఉండాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు, పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ వెళ్లాలనే ఆసక్తి కలిగించాలి

- పాఠశాలను అందమైన బొమ్మలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి
- ఆట పాటలతో విద్య బోధన జరగాలి
- అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్



**పాలకుర్తి, మన చౌరాస్తా :** అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాలకుర్తి ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ తరగతులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ క్లాస్ చదువుతున్న విద్యార్థులను పరిశీలిస్తూ, విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రీ ప్రైమరీ తరగతి గదిని పరిశీలించి పిల్లలకు ఆకర్షిణియంగా ఉండే బొమ్మలను పెయింటింగ్ చేయాలని ఏజెన్సీ వారిని ఆదేశించారు. క్లాస్ రూమ్ లో గోడలకు డోర్స్ కి, కిటికీలకు, వరండాలో ఆకర్షణీయమైన కలర్స్ వేయాలని, అలాగే తెలుగు, ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్ సంబంధించిన అంశాలను పెయింటింగ్ చేయించాలని అధికారుల ను ఆదేశించారు. అలాగే పాఠశాలలోని ఇతర తరగతి గదులను పరిశీలించి పాఠశాల చాలా ఆకర్షణీయంగా, అందంగా తీర్చిదిద్దారని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ను అభినందించారు. పాఠశాల గ్రంథాలయంను సందర్శించి గ్రంథాలయంలో వివిధ పుస్తకాలను చదువుతున్న విద్యార్థులతో పాటు కొద్దిసేపు కూర్చొని వారు చదువుతున్న పుస్తకాలను, వాటిలోని అంశాల గురించి విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని పిలిచి గ్రంథాలయ పుస్తకాన్ని చదువమని ప్రోత్సహించారు. పాఠశాల ఉపాధ్యాయులు అందర్నీ అభినందించారు. పక్కనే ఉన్న భవిత సెంటర్ ను సందర్శించి విద్యను అభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పరిశీలించి వారికి సంబంధించిన అవసరాలను తెలుసుకున్నారు. అలాగే భవిత సెంటర్లో కూడా పిల్లలకు ఆకర్షణీయంగా ఉండడానికి రకరకాల పెయింటింగ్స్ వేయమని భవిత కేంద్రాన్ని అందంగా తీర్చిదిద్దాలని ఆ పెయింటింగ్ ఏజెన్సీ వారిని ఆదేశించారు. అదే మండలం లోని SLN ఈవెంట్ మేనేజ్మెంట్ , శృతివనం పనులను పరిశీలించారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వసంత, డిపిఓ స్వరూప, ఎ.ఎం.ఓ. శ్రీనివాస్, ఎం.ఈ.ఓ.నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,మండల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి

# ఆర్థిక సాయం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండల గ్రామానికి చెందిన సిలివేరు నరేష్ మనస్థాపంతో గుర్రై మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి పరామర్శించడం జరిగింది .మృతుడి కుటుంబానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి గారు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ఏ ఆపద ఉన్న నేనున్నాను అని మాట ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీని తనిఖీ చేసిన

# డీఎంహెచ్‌వో

**కాజీపేట, మన చౌరాస్తా :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఉప కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉప కేంద్రంలో హాజరు పట్టికను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుచున్న వారికి అందుతున్నటువంటి సేవలు, ఏం ఎన్ సి రిజిస్ట్రేషన్, డ్రైడే కార్యక్రమం, ఫీవర్ సర్వే, టీబి న్యూట్రిషన్ కిట్స్ సప్లై, అందుబాటులో నున్న మందుల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలాగే కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ల్యాబ్, ఫార్మసీ వార్డు, లేబర్ రూమ్, ఆయుష్ క్లినిక్, ఫీవర్ సర్వే, ఈడి లిస్టును పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి నాలుగు గంటల వరకు అందరు అందుబాటులో ఉండాలని, జ్వర నిర్ధారణ సర్వే, డ్రైడే కార్యక్రమం పకడ్బందీగా చేయాలని , ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వీరితో పాటుగా కడిపికొండ వైద్యాధికారిని డాక్టర్ శ్రీదేవి, హెల్త్ సూపర్వైజర్లు, సీనియర్ అసిస్టెంట్, హెల్త్ అసిస్టెంట్, సిస్టర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.